తెలంగాణ ప్రభుత్వం
మహిళా, శిశు, వికలాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ, సంగారెడ్డి జిల్లా

ప్రకటన

ఇచ్చట ప్రచురించబడిన ఫోటోలోని పిల్లలు జిల్లా సంక్షేమ అధికారిణి మహిళా, శిశు, వికలాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ, సంగారెడ్డి జిల్లా వారి సంరక్షణలో ఉంచబడినారు.

పై పిల్లలకు జన్మనిచ్చిన తల్లిదండ్రులు ప్రచురణ తేది నుండి 30 రోజులోగా తగిన సాక్ష్యాధారాలతో సహా దిగువ సంతకందారుని సంప్రదించవచ్చును. లేని పక్షంలో ఈ పిల్లలను అనాథలుగా ప్రకటించబడును మరియు ప్రభుత్వమువే నిర్దేశించిన నియమ నిబంధనల ప్రకారం దత్తతకు ఇవ్వబడును. దత్తత పట్ల ఆసక్తిగలవారు www.CARA.NIC.IN నందు రిజిస్టర్ చేసుకోవచ్చును.

సం/-జిల్లా సంక్షేమ అధికారిణి,
మహిళా, శిశు, వికలాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ, సంగారెడ్డి జిల్లా

DIPR RO.No. 2157-DP/CL/ADVT/1/2023-24, Dt: 16-11-2023

tifr TATA INSTITUTE OF FUNDAMENTAL RESEARCH
Balloon Facility, Hyderabad
(National Centre of the Government of India for Nuclear Science and Mathematics)
PB No. 5, ECIL, P.O., Hyderabad – 500 062, Telangana, India
Tel: 27123978, 27122505, Telefax: 091-27123327
Website: www.tifr.res.in/~bf/ e-mail: bsunpel@tifr.res.in

Tender Notice No. TFR/BF/183(3)(a)-298 Date: 17-11-2023

NOTICE INVITING TENDER

Sealed Tenders are invited under Two Bid System (Part I – TECHNICAL BID & Part – II PRICE BID) at TIFR, Balloon Facility, ECIL, Hyderabad for Providing Security Services.

For Details and Tender Document, please visit our website http://www.tifr.res.in/~bf/tenders.html

Last date for Receipt of Tenders: 06 December, 2023 up to 14.00 Hrs.

Sd/- Scientist-in-Charge

భారత ప్రభుత్వము, కమ్యూనికేషన్స్ మంత్రిత్వశాఖ
ప్రధాన కంట్రోలర్ ఆఫ్ కమ్యూనికేషన్ అకౌంట్స్ కార్యాలయం
తెలంగాణ సర్కిల్, కూకట్‌పల్లి, హైదరాబాద్-500080

పత్రికా ప్రకటన

Date: 16.11.2023

తెలంగాణ ప్రభుత్వం
హైదరాబాద్ మహానగర
నీటి సరఫరా & మురుగునీటి పారుదల వింగ్

ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన

'ఇ'-టెండరు నం. & తేదీ	పని పేరు	టెండరు విలువ	టెండర్ డాక్యుమెంట్ డౌన్‌లోడ్ తేదీ
EP No.72/CGM(E) TC / T3 / O&M Div.XI / Electrical Spares-Ph-I 2023-24, Dtd:16.11.2023.	[illegible]	రూ. 198.06 లక్షలు	17.11.2023 నుండి 02.00 గం.
EP No.73/CGM(E) TC / T3 / O&M Div.XI / Electrical Spares-Ph-II / 2023-24, Dtd:16.11.2023.	[illegible]	రూ. 197.52 లక్షలు	
EP No.74/CGM(E) TC / T3 / O&M Div.XI / Electrical Spares-Ph-III / 2023-24, Dtd:16.11.2023.	[illegible]	రూ. 196.00 లక్షలు	

www.eprocurement.gov.in లో చూడవచ్చును.

సం/- చీఫ్ జనరల్ మేనేజర్ (E-ప్రొక్యు), వాటర్ వర్క్స్ వింగ్, హైదరాబాద్-04, T.S.

దక్షిణ మధ్య రైల్వే
Follow us on @SCRailwayIndia
ద.మ. రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలను మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in పై చూడవచ్చును.

No. C/C/E-Auctions Catalogue/SC/2023-24
తేదీ: 15-11-2023

భారత రాష్ట్రపతి తరపున సీనియర్ డివిజినల్ కమర్షియల్ మేనేజర్, సికింద్రాబాద్ డివిజన్, దక్షిణ మధ్య రైల్వే వారు కమర్షియల్ ఎర్నింగ్ మరియు NFR కాంట్రాక్ట్‌ల కొరకు ఇ-వేలం కోరుతున్నారు. తదనుగుణంగా SC డివిజన్ దిగువ కేటగిరీల కొరకు ఇ-వేలం ప్రాసెస్ చేస్తోంది మరియు అవి https://www.ireps.gov.in/websiteలో ప్రకటించబడినవి.

కేటగిరి: పార్కింగ్స్, **కేటలాగ్ నం:** SC- పార్కింగ్స్-43-23, **వేలం ప్రారంభ తేదీ:** 18-11-2023 11.00, **వేలం ముగింపు తేదీ:** 18-11-2023 13.30 **వివరణ:** దిగువ తెలిపిన ప్రకారం రైలు నం. ద్వారా 10 **SLR**లు: 17256-SLR-F1-LPI-NS, 17256-SLRF2- LPI-NS, 12745-SLR-F2-SC-MUGR, 12745-SLR-R1-SC-MUGR, 12604- SLR-F1-HYB-MAS, 12604-SLR-F2-HYB-MAS, 17230-SLR-R1-SC-TVC, 17230-SLR-F2-SC-TVC, 12764- SLR-R1-SC-TPTY, 22737-SLR-R1-SC-HSR, దిగువ తెలిపిన ప్రకారం రైలు నం. ద్వారా **03 VP**లు: 22718-22717-VP-1-SC-RJT, 12774-12773-VP-1-SC-SHM, 22850-22849-VP-1-SC-SHM

కేటగిరి: పార్కింగ్స్, **కేటలాగ్ నం:** SC- పార్కింగ్స్-44-23, **వేలం ప్రారంభ తేదీ:** 25-11-2023 11.00, **వేలం ముగింపు తేదీ:** 25-11-2023 12.20 **వివరణ:** దిగువ తెలిపిన ప్రకారం రైలు నం. ద్వారా 04 **SLR**లు: 17659-SLR-R1-SC-BDCR, 17659- SLR-F2-SC-BDCR, 17659-SLR-F1-SC-BDCR, 12704-SLR-F1-SC-HWH, దిగువ తెలిపిన ప్రకారం రైలు నం. ద్వారా **02 VP**లు: 12791-12792-VP-1-SC-DNR, 17016- 17015- VP-1-SC-BBS

కేటగిరి: పార్కింగ్స్, **కేటలాగ్ నం:** SC- పార్కింగ్స్-45-23, **వేలం ప్రారంభ తేదీ:** 29-11-2023 11.00, **వేలం ముగింపు తేదీ:** 29-11-2023 12.40 **వివరణ:** దిగువ తెలిపిన ప్రకారం రైలు నం. ద్వారా 08 **SLR**లు: 12721-SLR-R1-HYB-NZM, 22718- SLR-F2-SC-RJT, 12220-SLR-F1-SC-LTT, 12285-SLR-F1-SC-NZM, 22731- SLR-F1-HYB-CSMT, 22737-SLR-F1-SC-HSR, 12437-SLR-F1-SC-NZM,22718-SLR-F1-SC-RJT

కేటగిరి: పార్కింగ్ **కేటలాగ్ నం:** SC- పార్కింగ్-19-23, **వేలం ప్రారంభ తేదీ:** 18-11-2023 10.00, **వేలం ముగింపు తేదీ:** 18-11-2023 10.30 **వివరణ:** (సికింద్రాబాద్ డివిజన్)లో జనగామ లొకేషన్ వద్ద టూ వీలర్స్ మరియు ఫోర్ వీలర్స్ కొరకు పార్కింగ్ లాట్.

కేటగిరి: పార్కింగ్, **కేటలాగ్ నం:** SC- పార్కింగ్-20-23, **వేలం ప్రారంభ తేదీ:** 22-11-2023 10.00, **వేలం ముగింపు తేదీ:** 22-11-2023 11.20 **వివరణ:** 1. (సికింద్రాబాద్ డివిజన్)లో బేగంపేట్ లొకేషన్ వద్ద టూ వీలర్స్ మరియు ఫోర్ వీలర్స్ కొరకు పార్కింగ్ లాట్. 2. (సికింద్రాబాద్ డివిజన్)లో లక్డికాపూల్ PF 02 సైడ్ లొకేషన్ వద్ద టూ వీలర్స్ మరియు ఫోర్ వీలర్స్ కొరకు పార్కింగ్ లాట్. 3. (సికింద్రాబాద్ డివిజన్)లో ప్రకృతి చికిత్సాలయ లొకేషన్ వద్ద టూ వీలర్స్ మరియు ఫోర్ వీలర్స్ కొరకు పార్కింగ్ లాట్. 4. (సికింద్రాబాద్ డివిజన్)లో యాదాద్రి లొకేషన్ వద్ద టూ వీలర్స్, త్రీ వీలర్స్ మరియు ఫోర్ వీలర్స్ కొరకు పార్కింగ్ లాట్. 5. (సికింద్రాబాద్ డివిజన్)లో బోరబండ లొకేషన్ వద్ద టూ వీలర్స్ మరియు ఫోర్ వీలర్స్ కొరకు పార్కింగ్ లాట్. 6. (సికింద్రాబాద్ డివిజన్)లో హైటెక్ సిటీ లొకేషన్ వద్ద టూ వీలర్స్ మరియు ఫోర్ వీలర్స్ కొరకు పార్కింగ్ లాట్

కేటగిరి: అడ్వర్టైజ్‌మెంట్, **కేటలాగ్ నం:** SC-ADVT-2023-11 **వేలం ప్రారంభ తేదీ:** 18-11-2023 10.00, **వేలం ముగింపు తేదీ:** 18-11-2023 12.00 **వివరణ:** 1. బీదర్ వద్ద రెండు అవుట్ ఆఫ్ హోమ్ అడ్వర్టైజింగ్ కాంట్రాక్టులు కొరకు బిడ్లు కోరబడుతున్నవి. 2. BMT మరియు MMTS స్టేషన్స్ కలుపుకుని MMTS క్లస్టర్ వద్ద స్టాటిక్ అడ్వర్టైజ్‌మెంట్. 3. సుమారు 30 రైళ్ళలో రైళ్ళ లోపల మిర్రర్లపై అడ్వర్టైజ్‌మెంట్

కేటగిరి: క్లోక్ రూమ్, **కేటలాగ్ నం:** SC-Pnu-23-11 **వేలం ప్రారంభ తేదీ:** 30-11-2023 12.00, **వేలం ముగింపు తేదీ:** 30-11-2023 12.30 **వివరణ:** సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ ప్లాట్‌ఫారం నంబర్ 10 వద్ద క్లోక్ రూమ్ ఆపరేషన్ మరియు నిర్వహణ

కేటగిరి: EV ఛార్జింగ్, **కేటలాగ్ నం:** SC-EV-2311-07 **వేలం ప్రారంభ తేదీ:** 24-11-2023 11.00, **వేలం ముగింపు తేదీ:** 24-11-2023 11.30 **వివరణ:** హైటెక్ సిటీ రైల్వే స్టేషన్ వద్ద EV ఛార్జింగ్/బ్యాటరీ స్వాపింగ్ యొక్క స్థాపన మరియు నిర్వహణ కొరకు కాంట్రాక్ట్

కేటగిరి: కేటరింగ్, **కేటలాగ్ నం:** SC-CATG-020 **వేలం ప్రారంభ తేదీ:** 20-11-2023 12.00, **వేలం ముగింపు తేదీ:** 20-11-2023 13.40 **వివరణ:** మందమర్రి, జమ్మికుంట, ఆలేర్, ఘట్‌కేసర్, పెద్దపల్లి, ఖమ్మం, ఘట్‌కేసర్, భువనగిరి రైల్వే స్టేషన్ల వద్ద కేటరింగ్ స్టాల్స్ అందజేయుట కొరకు ఇ-వేలం

ఆసక్తి గల పార్టీలు మరియు కాంట్రాక్టర్లు దీనిని గమనించవలెను మరియు ఇ-వేలం ప్రకటన గురించి సవివరమైన సమాచారం కొరకు పైన తెలిపిన విధంగా వెబ్‌సైట్ చూడగలరు. ఏవేని విచారణలు/ స్పష్టీకరణల కొరకు దిగువ సంతకందారు కార్యాలయాన్ని సంప్రదించగలరు.

A1736 సీనియర్ డివిజినల్ కమర్షియల్ మేనేజర్, సికింద్రాబాద్.

బీఆర్ఎస్‌కే ఆటో డ్రైవర్ల సంపూర్ణ మద్దతు

- కాంగ్రెస్ నేతల మాయమాటలు నమ్మొద్దు
- తెలంగాణ ఆటో డ్రైవర్స్ జేఏసీ కన్వీనర్ మహ్మద్ అమానుల్లాఖాన్

హైదరాబాద్ హైదర్‌గూడలోని ఎన్ఎస్ఎస్‌లో మాట్లాడుతున్న మహ్మద్ అమానుల్లాఖాన్

హిమాయత్‌నగర్, నవంబర్16: రాష్ట్రంలోని ఆటో డ్రైవర్ల సంక్షేమం కోసం విశేషంగా పాటుపడుతున్న బీఆర్ఎస్ పార్టీకి ఈ ఎన్నికల్లో సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్టు తెలంగాణ ఆటో డ్రైవర్స్ జేఏసీ కన్వీనర్ మహ్మద్ అమానుల్లాఖాన్ వెల్లడించారు. హైదరాబాద్ నగరంలో హైదర్‌గూడలోని ఎన్ఎస్ఎస్‌లో గురువారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆటోలపై ఉన్న ఎంవీ ట్యాక్స్, ఆటో ఫిట్నెస్ పెనాల్టీ మినహాయింపు, లైసెన్స్‌కు 8వ తరగతి నిబంధనను ఎత్తివేయడం, ఆటో డ్రైవర్లకు రూ.5 లక్షల ప్రమాద బీమా తదితర సౌకర్యాలను బీఆర్ఎస్ ప్రభుత్వం కల్పించిందని తెలిపారు. 1783 మంది మైనార్టీ ఆటో డ్రైవర్లకు 50 శాతం సబ్సిడీతో ప్రభుత్వం బ్యాంకు రుణాలను మంజూరు చేసి ఆటోలను ఇప్పించిందని గుర్తు చేశారు. దేశంలో ఎక్కడాలేని విధంగా ఆటో డ్రైవర్ల అభ్యున్నతికి సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ నాయకులు చేప్పే మోసపూరిత మాటలను నమ్మి ఓటేస్తే రాష్ట్రంలో అశాంతి నెలకొంటుందని, కాంగ్రెస్ వైఖరి వల్ల ఆటోడ్రైవర్లు ఉపాధి కోల్పోయే అవకాశం ఉన్నదని ఆందోళన వ్యక్తం చేశారు. మరింత మేలు జరగాలంటే ఈ నెల 30న ఆటో డ్రైవర్లందరూ కారు గుర్తుకు ఓటేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జహీరుద్దీన్, జేఏసీ నాయకులు మహ్మద్ అజీమొద్దీన్, ఇలియాస్ ఖురేషి పాల్గొన్నారు.

మాదిగలు బీఆర్ఎస్‌కే ఓటెయ్యాలి

ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు వంగపల్లి పిలుపు

ముషీరాబాద్, నవంబర్ 16: రాష్ట్రంలోని మాదిగలందరూ బీఆర్ఎస్‌కు ఓటువేసి గెలిపించాలని ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు వంగపల్లి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. గురువారం విద్యానగర్‌లోని సంఘం రాష్ట్ర కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల నుంచి ప్రతి ఏటా వేలాదిమంది దళిత బిడ్డలు విద్యావంతులై బయటకు వస్తున్నట్టు చెప్పారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన ఓవర్సీస్ స్కాలర్‌షిప్ ద్వారా దళిత విద్యార్థులకు విదేశాల్లో ఉన్నత చదువులు కొనసాగించే అవకాశం లభించిందని పేర్కొన్నారు. ఎస్సీ వర్గీకరణ కోసం తీర్మానం చేయడంతోపాటు సీఎం కేసీఆర్ స్వయంగా ఢిల్లీ వెళ్లి ప్రధాని మోదీని కలిసి వర్గీకరణకు డిమాండ్ చేశారని పేర్కొన్నారు. పూలే, అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ముందుకు వెళ్తున్న కేసీఆర్‌కు మాదిగలంతా అండగా ఉండాలని, ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు ఓటేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. సమావేశంలో ఎమ్మార్పీఎస్ నేతలు వరిగడ్డి చందు, జన్నారపు జీవన్, ధర్మారపు శ్రీకాంత్, నాగరాజు, సురేశ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్సీపురంలో బండి సభ అట్టర్‌ఫ్లాప్

- జనం లేక సభ వెలవెల
- సభలో దర్శనమిచ్చిన ఖాళీ కుర్చీలు
- బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ సభ ఫెయిల్

ఎంపీ బండి సంజయ్ స్పీచ్ సమయంలో జనం లేకపోవడంతో దర్శనమిస్తున్న ఖాళీ కుర్చీలు

రామచంద్రాపురం, నవంబర్ 16: సంగారెడ్డి జిల్లా ఆర్సీపురంలో బీజేపీ సభ అట్టర్‌ఫ్లాప్ అయింది. సభకు ప్రజలు రాకపోవడంతో ఖాళీ కుర్చీలే దర్శనమిచ్చాయి. శ్రీనివాస్‌నగర్‌కాలనీలోని సండే మార్కెట్‌లో గురువారం పటాన్‌చెరు బీజేపీ అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే నందీశ్వర్‌గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన బహిరంగ సభకు జాతీయ బీజేపీ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. జనం కూర్చోడానికి కుర్చీలు వేస్తే అందులో సగం కుర్చీలు ఖాళీగానే ఉన్నాయి. కనీసం టెంటు, తాగునీటి వసతి కూడా లేకపోవడంతో వచ్చిన కొద్ది మందితోపాటు బీజేపీ శ్రేణులు కూడా ఎర్రటి ఎండలో కూర్చోలేక పోయారు. ఉదయం 11 గంటలకు సభ ఉంటుందని ప్రచారం చేశారు. కానీ, బండి సంజయ్ మధ్యాహ్నం 1.45 గంటలకు సభావేదికకు రావడంతో రెండున్నర గంటలపాటు జనం ఎండలో కూర్చోలేక పోయారు. బీజేపీ ఏర్పాట్లపై కార్యకర్తలే ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎండలో ఉండలేక చెట్ల కిందకు, నీడపట్టుకు వెళ్లారు. బీజేపీ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు సభకు జనం లేకపోవడంతోపాటు నామ్‌కే వాస్తే వచ్చిన వారందరూ నివ్వెరపోయారు. బండి సంజయ్ స్పీచ్‌లో పస లేకపోవడంతో ఉసూరుమంటూ అక్కడి నుంచి జారుకొన్నారు.

ఎన్నికల అంశాలపై జోక్యం చేసుకోలేం: హైకోర్టు

హైదరాబాద్, నవంబర్ 16 (నమస్తే తెలంగాణ): రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడినందున చట్టప్రకారం ఎన్నికల సంఘానికి సంబంధించిన అంశాల్లో జోక్యం చేసుకోలేమని హైకోర్టు స్పష్టం చేసింది. కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గంలో పోటీచేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి షెడ్యూల్డ్ కులానికి చెందిన వారో కాదో విచారణ చేపట్టేందుకు హైకోర్టు నిరాకరించింది. కాంగ్రెస్ అభ్యర్థి తోట లక్ష్మీకాంతారావు షెడ్యూల్ కులానికి చెందిన వ్యక్తి కాదని, తప్పుడు ధ్రువీకరణ పత్రం సమర్పించారని ఆరోపిస్తూ.. మాజీ ఎమ్మెల్యే సోదాగర్ గంగారామ్‌పిటిషన్ దాఖలుచేశారు. దీనిపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాధే, జస్టిస్ ఎన్వీ శ్రవణ్‌కుమార్‌తో కూడిన ధర్మాసనం గురువారం విచారణ జరిపి, పిటిషన్ ను కొట్టేసింది.

మైనంపల్లి నామినేషన్ తిరస్కరించండి

అఫిడవిట్‌లో తప్పుడు సమాచారం • ఈసీకి బీజేవైఎం నేత ఫిర్యాదు

హైదరాబాద్, నవంబర్ 16 (నమస్తే తెలంగాణ): మల్కాజిగిరి కాంగ్రెస్ అభ్యర్థి మైనంపల్లి హన్మంతరావు నామినేషన్‌ను తిరస్కరించాలని కేంద్ర ఎన్నికల సంఘానికి బీజేవైఎం జాతీయ కోశాధికారి పీఎం సాయిప్రసాద్ ఫిర్యాదు చేశారు. మైనంపల్లి 2014 ఎన్నికల్లో అమెరికాలోని అలబామ యూనివర్సిటీలో బీబీఏ చదివినట్టు పేర్కొన్నారని, 2018 ఎన్నికల అఫిడవిట్‌లో ఇంటర్ చేసినట్టు ఆయన పేర్కొన్నారని, ప్రస్తుతం విద్యార్హతలను ఎక్కడా పేర్కొనలేదని ఫిర్యాదులో తెలిపారు. దీనితో పాటుగా అల్వాల్ పోలీస్‌స్టేషన్‌లో 17 ఏప్రిల్ 2023న నమోదైన కేసు గురించి, తన ఇల్లు వివరాలు అఫిడవిట్‌లో పేర్కొనలేదని వివరించారు. మైనంపల్లి భార్య వాణి 'అరవింద్ రికార్డు ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, శ్రీ శివశక్తి రియల్ టైర్స్' సంస్థల్లో డైరెక్టర్‌గా ఉందని రాసి, ఈ వివరాలు అఫిడవిట్‌లో పొందుపర్చలేదని చెప్పారు. మైనంపల్లి తన అఫిడవిట్ పత్రం వెరిఫికేషన్ తేదీ లేదని తెలిపారు. ప్రజాప్రతినిధ్య చట్టం సెక్షన్ 125 ప్రకారం మైనంపల్లి నామినేషన్‌ను తిరస్కరించాలని కోరారు.

దివ్యాంగులకు అదనపు సమయంపై

వివరణ ఇవ్వండి: హైకోర్టు

హైదరాబాద్, నవంబర్ 16, (నమస్తే తెలంగాణ): దివ్యాంగుల హక్కుల చట్టం-2016 ప్రకారం గ్రూప్-1, గ్రూప్- 2 పోస్టుల భర్తీకి నిర్వహించే పరీక్షల్లో దివ్యాంగులకు అదనపు సమయం కేటాయించకపోవడంపై వివరణ ఇవ్వాలని ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులు జారీచేసింది. ఈ నెల 28లోపు తమ వాదనలతో కౌంటరు దాఖలు చేయని పక్షంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి వ్యక్తిగతంగా విచారణకు హాజరుకావాలని ఆదేశించింది. దివ్యాంగుల హక్కుల చట్టంలోని సెక్షన్ 2(ఆర్) ప్రకారం 40 శాతం అంగవైకల్యం ఉన్నట్లయితే సదరు పరీక్షల్లో ప్రతి గంటకు 20 నిమిషాలు అదనపు సమయం ఇవ్వాలనే నిబంధనను అమలు చేయడం లేదంటూ పెద్దపల్లికి చెందిన ఎన్ సాయిరాం సహా నలుగురు హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై జస్టిస్ మాధవీదేవి గురువారం విచారణ చేపట్టారు. కేసును 28కి వాయిదా వేశారు.

ప్రవీణ్‌కుమార్‌ను అరెస్టు చేయొద్దు

హైదరాబాద్, నవంబర్ 16, (నమస్తే తెలంగాణ): కుమ్రం భీం జిల్లా కాగజ్‌నగర్ పోలీస్‌స్టేషన్‌లో నమోదైన దాడి కేసులో బీఎస్పీ నేత, మాజీ అదనపు డీజీ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌పై నమోదైన కేసు దర్యాప్తును కొనసాగించేందుకు హైకోర్టు అనుమతి ఇచ్చింది. అయితే తదుపరి ఉత్తర్వులు జారీ చేసేవరకు ప్రవీణ్‌కుమార్‌ను అరెస్టు చేయొద్దని, ఆయనపై ఎలాంటి కఠిన చర్యలు తీసుకోరాదని ఆదేశించింది. తనపై ఈ నెల 13న నమోదైన కేసును రద్దు చేయాలని ప్రవీణ్‌కుమార్ దాఖలు చేసిన పిటిషన్‌పై జస్టిస్ కే సురేందర్ గురువారం విచారణ జరిపారు. దీనిపై సహాయ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎస్ గణేశ్ ప్రతివాదన చేస్తూ, పోలీసుల దర్యాప్తు కొనసాగుతున్నదని, ఏవిధమైన ఉత్తర్వులూ జారీ చేయనవసరం లేదని చెప్పారు.

ఇప్లూలో శాంతిని నెలకొల్పండి

హైకోర్టులో విద్యార్థుల తల్లిదండ్రుల పిటిషన్

హైదరాబాద్, నవంబర్16, (నమస్తే తెలంగాణ): హైదరాబాద్‌లో తార్నాకలోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంగ్లిష్ ఫారిన్ లాంగ్వేజెస్ యూనివర్సిటీ (ఇప్లూ) ఆవరణలో పోలీసులను ఉపసంహరించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరారు. ఈ మేరకు వీసీలను ఆదేశించాలని విన్నవిస్తూ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఇటీవల ఓ మహిళా విద్యార్థినిపై రాత్రిపూట జరిగిన దాడికి విద్యార్థులు నిరసన వ్యక్తం చేస్తుంటే వారిని పోలీసులు వేధిస్తున్నారని తెలిపారు. 6 నుంచి విద్యార్థులు నిరాహారదీక్షలు చేస్తున్నా వీసీ పట్టించుకోవడంలేదని తెలిపారు. వర్సిటీలో శాంతియుత వాతావరణం నెలకొనేలా చేయాలని కోరారు.

బాబు బెయిల్‌పై తీర్పు రిజర్వ్

హైదరాబాద్, నవంబర్ 16 (నమస్తే తెలంగాణ): స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో టీడీపీ అధినేత చంద్రబాబుకు బెయిల్ మంజూరు చేసే అంశాన్ని హైకోర్టు రిజర్వులో ఉంచింది. చంద్రబాబు దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌పై హైకోర్టులో గురువారం వాదనలు ముగిశాయి. ఇరుపక్షాల వాదనలు విన్న ధర్మాసనం తీర్పును రిజర్వులో ఉంచింది. అనారోగ్య కారణాలపై చంద్రబాబుకు హైకోర్టు ఇప్పటికే మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది.

అప్రూవర్‌గా మారిన సీమెన్స్ ప్రతినిధి చంద్రకాంత్‌షా

ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్‌మెంట్ కేసు కీలక మలుపు తిరిగింది. ఈ కేసులో ఏ1 నిందితునిగా ఉన్న సీమెన్స్ కంపెనీ ప్రతినిధి చంద్రకాంత్‌షా అప్రూవర్‌గా మారారు. చంద్రకాంత్‌ను డిసెంబర్ 5న హాజరుకావాలని ఏసీబీ కోర్టు ఆదేశించింది. తదుపరి విచారణ డిసెంబర్ 5కు వాయిదా వేసింది.

దక్షిణ మధ్య రైల్వే
Follow us on @SCRailwayIndia
ద.మ. రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలను మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in పై చూడవచ్చును.

టెండరు ప్రకటన నం. MD/CH/LGD/NABL Accrd./01/2023-24
తేదీ: 14-11-2023

పని పేరు: '' ఒక సంవత్సరం కాలవ్యవధి కొరకు అవుట్‌సైడ్ ఏజెన్సీ ద్వారా టర్న్‌కీ ప్రాతిపదికన ISO: 15189 ప్రకారం NABL గుర్తింపు కొరకు కన్సల్టెన్సీ, ట్రైనింగ్, ఆడిటింగ్, కౌన్సిలింగ్, సర్వైలెన్స్ ఆడిట్ కలుపుకుని సెంట్రల్ హాస్పిటల్, లాలాగూడ, దక్షిణ మధ్య రైల్వే వద్ద పాథాలజీ లేబొరేటరీ (క్లినికల్ బయోకెమిస్ట్రీ & హెమటాలజీ) కొరకు NABL గుర్తింపు''

అడిషనల్ చీఫ్ హెల్త్ డైరెక్టర్, సెంట్రల్ హాస్పిటల్, లాలాగూడ, సికింద్రాబాద్

A1737

నేడే బ్రహ్మాండమైన విడుదల

శాంతి 70 ఎంఎం ఎ/సి - నారాయణగూడ 11.00,2.00,6.00,9.00
భ్రమరాంబ 70 ఎ/సి - కూకట్‌పల్లి 11.15,2.15
మెగా 70 ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15
శ్రీకృష్ణ - అలియాబాద్ 11.00,2.00,6.00,9.00
ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్ 8.00AM
PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 10.40AM
PVR ఫోరంమాల్ - కూకట్‌పల్లి 10.10AM
PVR గలేరియా - పంజాగుట్ట 10.00AM
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 2.05PM
PVR ఎస్2 ఎ/సి - మల్లాపూర్ 4.50AM
CCPL - మల్కాజ్‌గిరి 10.30AM
ఐనాక్స్ - బంజారాహిల్స్ 11.00AM
జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ 10.30PM
సత్వనెక్లిస్ మాల్ - కవాడిగూడ 4.35PM
అశోక ఎ/సి - వై.జంక్షన్ 2.00PM
మిరజ్ - దిల్‌సుఖ్‌నగర్ 4.50PM
మిరజ్ - ఐడిపిఎల్ 5.10PM
మిరజ్ - చందానగర్ 4.50PM
లక్ష్మీకళ - మూసాపేట్ 4.30AM
ఎఎఎ - అమీర్‌పేట్ 10.20AM
సినీప్లానెట్ - కొంపల్లి 10.40AM

యస్2 ఎ/సి - వరంగల్
వేణుమాల్ - నిజామాబాద్
వెంకటేశ్వర - వనపర్తి
తిరుమల - కరీంనగర్
శివసాయి ఎ/సి - ఐజా
రాఘవేంద్ర ఎ/సి - దేవరకద్ర
వెంకటేశ్వర - తొర్రూర్
సాయిడీలక్స్ - నర్సాపూర్
వెంకటేశ్వర - బాన్సువాడ
వెంకటేశ్వర ఎ/సి - పిట్లం
వెంకటేశ్వర ఎ/సి - దర్పల్లి
పరమేశ్వరి - బిచుకుంద
మహేశ్వరి - నారాయణపేట్
దేవి 70 ఎంఎం ఎ/సి - జడ్చర్ల
వికెఎం ఎ/సి - హస్నాబాద్
వెంకటరమణ - మక్తల్
విజయలక్ష్మీ ఎ/సి - నాంపల్లి
శివరామకృష్ణ - వేములవాడ
తార్ 70 ఎ/సి - పాల్వంచ
శ్రీనివాస ఎ/సి - జగిత్యాల
అన్నపూర్ణ ఎ/సి - జమ్మికుంట
తిరుమల ఎ/సి - ములుగు
వెంకటేశ్వర - తిరుమలగిరి
సూర్యా ఎ/సి - నెక్కొండ
శ్రీనివాస ఎ/సి - చెన్నూర్
ఆనంద్ ఎ/సి - భూపాలపల్లి
లక్ష్మీ 70 ఎ/సి - దోర్నకల్
లక్ష్మీ 70 ఎ/సి - కోస్గి
శ్రీనివాస ఎ/సి - కడ్తాల్
పివిఆర్ ఎ/సి - ఆర్మూర్
వెంకటేశ్వర - తల్లాడ
వెంకటేశ్వర - తూప్రాన్
శ్రీదేవి ఎ/సి - హన్మకొండ
సినీమ్యాక్స్ - జహీరాబాద్
యాదగిరి ఎ/సి - గజ్వేల్
రామ ఎ/సి - జగిత్యాల
రామకృష్ణ - బెల్లంపల్లి
ముకుంద - మహబూబ్‌బాద్

MGM RELEASE
9989522999

విజయవంతమైన 2వ వారం

మెగా 70 ఎంం